



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రఘురాం, ఎమ్మెల్యే కాటసాని

భరోసా ఇవ్వని భూ సర్వే...

- భూ హక్కు పత్రాల్లో తప్పుల తడకగా వివరాలు - రెవెన్యూ, సర్వే శాఖల మధ్య సమన్వయం కరువు
- గ్రామ సభలు లేకుండానే ఫైనల్ రికార్డు ప్రకటన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రైతులకు భూసర్వే భరోసా కల్పించలేక పోతోంది. సర్వే ద్వారా భూ సమస్యలు తగ్గుతాయని భావిస్తే మరిన్నీ భూతగాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. గత కొన్నేళ్లుగా అనుభవంలో ఉన్న భూమి ఇప్పుడు భూ సర్వే చేసిన తర్వాత కనిపించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నిబంధనలు పాటించకుండా నామమాత్రంగానే సర్వే నిర్వహిస్తున్నారు. భూ హక్కు పత్రాల్లో కూడా వివరాలను తప్పుల తడకగా నమోదు చేసి అందజేస్తున్నారు...

దాదాపు వందేళ్ల క్రితం బ్రిటీష్ హయాంలో రెవెన్యూ భూముల సర్వేను చేపట్టారు. అనంతరం అనేక ప్రభుత్వాలు భూ సర్వేకు చర్యలు తీసుకున్నప్పటికీ అనుకున్న ఫలితాలు సాధించలేక పోయారు. కేంద్ర ప్రభుత్వం 2008లో చేపట్టిన జాతీయ భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం అమలులో భాగంగా రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్ల క్రితం 'జగనన్న శాశ్వత భూహక్కు.. భూ సర్వే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మూడు దశల్లో ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సన్నద్ధమైంది. ఈఏడాది డిసెంబర్ నాటికి సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భూసర్వే నిర్వహించేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను రూపొందించారు. ఈ విధానం కింద క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణపై ఆదేశాలు జారీ చేశారు. డ్రోన్ల ద్వారా శాటిలైట్ సహకారంతో గ్రామ మ్యాప్‌ను ఫొటో తీసి ఆ సమాచారాన్ని నేరుగా సర్వే ఆఫ్ ఇండియాకు అందజేస్తారు. సర్వే ఆఫ్ ఇండియా నుంచి 50-100 ఎకరాల విస్తీర్ణంలో గల మ్యాపులను మూడు విభాగాలుగా విభజించి అందజేస్తారు. ఈ మ్యాప్‌లో ఆర్ఎస్ఆర్‌తో పోల్చి తేడాలు ఉంటే వాటిని పరిశీలిస్తారు. వెబ్ ల్యాండ్ ఆర్ఎస్ఆర్ కూడా పరిశీలించి పట్టాదారు పేరు విస్తీర్ణం వంటి వివరాలను సేకరించి గ్రామాల వారీగా తనిఖీ చేసి, ఆమోదిస్తారు. రైతుల భూములను సర్వే చేసే సందర్భంలో గ్రౌండ్ ట్రూతింగ్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా అందజేసిన ఒఆర్ఐ హార్డ్ కాపీలతో రోవర్ ద్వారా పునః పరిశీలన చేస్తారు. సర్వేకు సంబంధించి రైతులకు ముందస్తుగా నోటీసులను అందజేస్తారు. రైతుల భూ సర్వే అనంతరం ఫైనల్ రికార్డును ప్రకటించేటప్పుడు తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించాలి. జిల్లాలో ఎక్కడా గ్రామ సభలు నిర్వహించి ప్రత్యేకంగా రెవెన్యూ రికార్డును ప్రకటించలేదు. దీనివల్ల రైతులు అనేకమంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. భూ హక్కు పత్రాల్లో కూడా అనేకమంది రైతులకు తక్కువ భూమి పొందుపరచడంతో రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సర్వేను తూతూమంత్రంగానే నిర్వహించి సరికొత్త భూవివాదాలకు కారణమవుతున్నారు.



భూసర్వే చేస్తున్న అధికారులు

సమన్వయ లోపం

ఈ సర్వే నిర్వహణలో కీలకంగా వ్యవహరించాల్సిన రెవెన్యూ, సర్వే శాఖలకు చెందిన అధికారుల్లో సమన్వయలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మండల స్థాయిలోని తహశీల్దార్, మండల సర్వేయర్ మధ్య భేదాభిప్రాయాలు ఉంటున్నాయి. క్షేత్రస్థాయిలోకి వెళ్లి భూసర్వే జరుగుతున్న ప్రాంతాల్లో ఇరువురూ పరిశీలించి తప్పులను సరిదిద్దడం లేదు. ఈ భూ సర్వేలో తలెత్తే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ మెజిస్ట్రేట్లుగా డిప్యూటీ తహశీల్దార్లకు హోదా కల్పించారు. గ్రామాల్లో భూసర్వేలో వచ్చే సమస్యలను స్వీకరించి వాటిని క్షేత్రస్థాయిలోకి వెళ్లి వెంటనే మొబైల్ మెజిస్ట్రేట్లు పరిష్కరించకుండా అలసత్వం వహిస్తున్నారు. భూ సర్వే తప్పుల తడకగా కొనసాగుతోంది. ఈ సర్వే నిర్వహణలో రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు మొక్కుబడిగా పాల్గొంటున్నారు.

జిల్లాలో 3.64 లక్షల ఎకరాల్లో భూసర్వే పూర్తి

ఈ భూసర్వేలో భాగంగా జిల్లాలో దాదాపు 3.64 లక్షల ఎకరాల్లో భూ సర్వే చేపట్టినట్లు అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మొదటి విడతలో చేపట్టిన సర్వేలో 68 గ్రామాల్లో 1.60 లక్షల ఎకరాలు, రెండో విడత 21 గ్రామాల్లో 73 వేల ఎకరాల్లో సర్వే పూర్తి చేశారు. ప్రస్తుతం మూడో విడతలో 160 గ్రామాలకు గాను 51 గ్రామాల్లో దాదాపు 1.31 లక్షల ఎకరాల్లో సర్వే చేసినట్లు సర్వే శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఇంకా దాదాపు 3.50 లక్షల ఎకరాల్లో సర్వే చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. భూసర్వే పూర్తి చేసిన గ్రామాల్లోని రైతులందరికీ భూహక్కు పత్రాలను కూడా అందజేశారు.

భూ సమస్యలను తగ్గించడమే లక్ష్యం

- జెసి నారపురెడ్డి మౌర్య



'జగనన్న శాశ్వత భూహక్కు భూ సర్వే' ద్వారా భూ సమస్యలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సర్వే పక్కాగా చేపట్టేందుకు చర్యలు తీసుకున్నాం. సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా సంబంధిత రైతుకు నోటీసులు అందజేసి, అనంతరమే సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నాం. గ్రామంలో సర్వే పూర్తయిన తర్వాత కొత్త రికార్డును ప్రకటించే సమయంలో తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి దానిని వీడియోగ్రఫీ చేస్తున్నాం. భూ హక్కు పత్రాలు అందుకున్న రైతులు భూముల కొలతల్లో ఏవైనా తేడాలుంటే తహశీల్దార్‌కు విన్నవిస్తే అక్కడే పరిష్కరిస్తాం.

నిబంధనలను పాటించకుండానే సర్వే

- జి.రామకృష్ణ, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



జిల్లాలో చేపడుతున్న 'జగనన్న శాశ్వత భూహక్కు, భూ సర్వే' కార్యక్రమం కింద ఇచ్చిన నిబంధనలను పాటించకుండానే సర్వే చేస్తున్నారు. సర్వేకు సంబంధించి రైతులకు నోటీసులు ఇవ్వకుండానే తూతూమంత్రంగా చేపడుతున్నారు. ఇప్పుడు జరుగుతున్న సర్వేలో రైతుల భూముల కొలతల్లో అనేక తేడాలు ఉంటున్నాయి. ఇప్పటికే అనేకమంది రైతులు స్పందనకు వచ్చి అధికారులకు విన్నవిస్తున్నారు. భూ సమస్యలను పరిష్కరించే విధంగా సర్వే నిర్వహించాల్సి ఉంది. అలాకాకుండా కొత్త సమస్యలకు కారణమవుతోంది. వెంటనే కలెక్టర్, జెసి భూసర్వేపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను పరిశీలించి భూ సమస్యలు తగ్గించే విధంగా సర్వే చేపట్టాలి.

భూ హక్కు పత్రంలో తక్కువగా భూమి ఉంది

- ఎస్ఎమ్‌డి.టిప్పు సుల్తాన్, రైతు, పెద్దకడబూరు మండలం, కల్లుకుంట గ్రామం



ఇటీవల సర్వే అనంతరం వచ్చిన 'జగనన్న శాశ్వత భూ సర్వే భూ హక్కు' పత్రంలో నాకు సంబంధించిన భూమి తక్కువగా నమోదు చేశారు. నా పేరు మీద సర్వే నెంబర్ 50/.2లో 1.82 ఎకరాలు, 68/5 సర్వే నెంబర్‌లో 0.63 సెంట్ల భూమి ఉంది. నా తమ్ముడు పేరు మీద సర్వే నెంబర్ 509/.2లో 1.82 ఎకరాలు, మరో సర్వే నెంబర్ 68/5లో 0.63 సెంట్ల భూమి అనుభవంలో ఉన్నట్లు కూడా ఆన్‌లైన్‌లో ఉండేది. ఇప్పుడు కొత్తగా వచ్చిన భూసర్వే భూహక్కు పత్రంలో ల్యాండ్ పార్శిల్ పేరుతో దాదాపు 87 సెంట్ల భూమిని తగ్గించి నమోదు చేశారు. రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు.

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ డాక్టర్ సృజన - సిఎం సభా ప్రాంగణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. డిసెంబర్ 7న రానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభా ప్రాంగణ ఏర్పాట్లను శుక్రవారం కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ రఘురాం, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పరిశీలించారు. పాణ్యం నియోజకవర్గం పరిధిలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా జగనన్న విద్యా దీవెన కార్యక్రమం చేపట్టనున్నారు. ఓర్వకల్లు మండలంలోని నన్నూరు గ్రామం, కల్లూరులోని లక్ష్మీపురం గ్రామంతోపాటు కర్నూలు నగరంలోని ఒమేగా ఆస్పత్రి ఎదురుగా కేంద్రీయ విద్యాలయ స్థలాలను ముఖ్యమంత్రి సభా ప్రాంగణాల కోసం పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన డిసెంబరు 7న ఖరారు అయిందని కలెక్టర్ సృజన వెల్లడించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగ సభ వేదిక, పోలీసు బందోబస్తు, ప్రొటోకాల్ పరంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, ఆర్అండ్‌బి ఎస్ఇ నాగరాజు, ఆర్అండ్‌బి ఇఇ శ్రీధర్ రెడ్డి, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, క్లాప్ డ్రైవర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా నాయకులు మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులందరినీ ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ (ఆప్కాస్)లో విలీనం చేశారని తెలిపారు. ఆప్కాస్‌లో ఉన్నంత వరకు మున్సిపల్ కార్మికులు రెగ్యులర్ అయ్యే ప్రసక్తే లేదని చెప్పారు. ఆప్కాస్ నుంచి మినహాయించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మున్సిపాలిటీలో పని చేస్తున్న రెగ్యులర్ కార్మికునికి ఇస్తున్న వేతనం బేసిక్‌ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని తెలిపారు. నగరాల విస్తీర్ణం పెరిగిందని, నగర జనాభా పెరుగుతోందని చెప్పారు. పెరుగుతున్న నగర జనాభాకు అనుగుణంగా వర్కర్స్ సంఖ్యను పెంచడం లేదన్నారు. పని భారం పెరిగి కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కర్నూలు నగరంలో కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. గూడూరు నగర పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు వేతనాల చెల్లింపులో అలసత్వం లేకుండా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో పని చేస్తున్న 98 మంది క్లాప్ డ్రైవర్లకు 9 నెలల నుంచి ఆరు నెలలకు సంబంధించిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సిఐటియు న్యూ సిటీ, ఓల్డ్ సిటీ కమిటీ కార్యదర్శులు సిహెచ్.సాయిబాబా, విజయ్, నగర నాయకులు సుధాకరప్ప, మహ్మద్ రఫీ, సిఐటియు మండల నాయకులు హుస్సేనయ్య, రాఘవేంద్ర, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతన్న, అశోక్, ఇస్మాయిల్, రాజేష్, సోదామని పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న అంజిబాబు

శారీరిక, మానసిక ఆరోగ్యానికి పార్కులు

- నగరాన్నిసుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు సుందరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, శారీరక, మానసిక ఆరోగ్యానికి పార్కులు తోడ్పడుతాయని ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు ఎంఏ.హఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, జరదొడ్డి సుధాకర్, మేయర్ బి వై రామయ్య అన్నారు. కర్నూలు నగరంలోని ఎస్‌బిఐ కాలనీ సీతారామ్ నగర్ అశోక్ నగర్ పంప్ హౌస్ నందు నూతన మ్యూజిక్ థీమ్ ఎస్‌పి.బాలసుబ్రమణ్యం పార్క్‌ను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ ఈ పార్కు సంగీత దిగ్గజాల ఫ్రెండ్లీ పెయింటింగ్స్, సంగీత వాయిద్యాల ప్రతిమలను కలిగి ఉండడం, పిల్లలు ఆడుకునే ప్లే ఏరియాతోపాటు పెద్దల శారీరిక ఆరోగ్యం కోసం వ్యాయామ పరికరాలు కలిగి ఉందని మనసుకు శాంతి పాటు శారీరిక , మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ఈ పార్కు నగర ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. నగర ప్రజలు నగరంలోని పార్కులను సెలవు రోజుల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక వార్డ్ కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ వాసు, గోశాల చైర్మన్ ఆదిమోహన్ రెడ్డి, గోశాల డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, తెర్నేకల్ సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మధుసూదన్, సవారి పాల్గొన్నారు.



పార్కును ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు

ఆర్‌యు విసిగా ఫజులుల్ రెహమాన్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



రాయలసీమ యూనివర్సిటీ విసిగా ఉర్దూ యూనివర్సిటీ విసి ఫజుల్ రెహమాన్‌కు అదనపుబాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత విసి ఆనందరావు పదవి కాలం ముగి యడంతో ఆయన స్థానంలో విసి నియామకం జరిగేంతవరకు పజుల్ రహమాన్ అదరపు బాధ్యతలను నిర్వహించనున్నారు. సర్చ్ కమిటీ ఇప్పటికే బిసి నియామకానికి సంబంధించి పేర్లను కూడా రాష్ట్ర ప్రభు త్వానికి సిఫార్సు చేసింది. కొత్త విసి నియామకం వరకు ఈబాధ్యతల్లో ఆయన ఉంటారు.

మహిళలకు న్యాయం చేయాలి

-వెంకటేశ్వర్లు, డిఎస్‌పి యుగందర్‌బాబును చట్టపరంగా శిక్షించాలి
-ధర్నాచౌక్‌లో కురువ సంఘం రిలే దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో బాధిత మహిళలకు అండగా శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ధర్నా చౌక్‌లో చేపట్టారు. కమ్మ వెంకటేశ్వర్లు మోసానికి బలైన కురువ సుగుణమ్మ ,లక్ష్మీలకు న్యాయం చేయాలని కురువ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంకె. రంగస్వామి తెలిపారు. మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో బాధితురాలు సుగుణమ్మతో పాటు కల్లూరు మండలం మాజీ ఎంపిపి కె.పెద్ద అమీన్, ఎంకె.రంగస్వామి, కురువ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిన కిరణ్ కుమార్, పుట్లూరు మహేష్ , మధుసూదన్ రాయ, సంగోళీ రాయ సంఘం రంగస్వామి సంఘీభావంగా దీక్షలు చేపట్టారు. రంగస్వామి మాట్లాడుతూ డిఎస్‌పి యుగంధర్ బాబు అండతో కురువ మహిళను ఆర్థికంగా మోసం చేసిన కమ్మ వెంకటేశ్వర్లు అతనికి కొమ్ము కాస్తున్న డిఎస్‌పి యుగంధర్ బాబులపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి బాధిత మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కురువ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాధిత మహిళకు పొలం అమ్ముతానని కమ్మ వెంకటేశ్వర్లు చెప్పాడో అదే పొలాన్ని డిఎస్‌పి తన భార్య పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈరోజు బాధిత మహిళ సుగుణమ్మకు మరొక బాధితురాలు లక్ష్మీకి అన్యాయం చేశారని, మహిళలను ఆర్థికంగా మోసం చేసి ఆర్థిక నేరాలకు పాల్పడిన డిఎస్‌పి యుగంధర్ బాబును తక్షణమే విధుల నుంచి తొలగించి ఆపై విచారణ జరిపించాలని అతను జిల్లా పోలీసు ఉన్నతా ధికారులను కోరారు. బాధిత మహిళలకు న్యాయం జరగని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. పట్నం రాజేశ్వరి, శేషఫణి, నక్కలమిట్ట శ్రీనివాసులు, నంది విజయలక్ష్మీ , భారతమ్మ , 8 వ వార్డు కార్పొరేటర్ పరమేశ్వరులు, సింధు నాగేశ్వరరావు యాదవ్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు మౌలాలి, చిరంజీవి, రాయలసీమ విద్యార్థి యువజన సంఘం నాయకులు వివి. నాయుడు, బెస్త వెంకటేశ్వర్లు, ఆత్మకూరు న్యాయవాది రాంప్రసాద్, డోన్ న్యాయవాది లక్ష్మన్న , కురువ సంఘం అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.



కురువ సంఘం రిలే దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న శేషపని



కూలిన బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఉల్చాల గ్రామం నుండి నాగలాపురానికి వెళ్లే దారిలో వాగు దగ్గర కూలిన బ్రిడ్జినీ వెంటనే నిర్మాణం చేపట్టాలని డివైఎఫ్ఐ ఉల్చాల గ్రామ కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం రోజున కూలిన బ్రిడ్జిని డివైఎఫ్ఐ గ్రామ కమిటీ పరిశీల చేసింది. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అబ్దుల్లా మండల కార్యదర్శి ప్రకాష్ డివైఎఫ్ఐ నాయకులు మాట్లాడరు. ఉల్చాలా పర్లా నాగలాపురానికి ప్రధాన రహదారి ఈ రోడ్డు అని తెలిపారు. ఈ రోడ్డులో వందలాదిమంది ప్రయాణికులు రైతులు వ్యవసాయ కూలీలు నిత్యం ప్రయాణం చేస్తుంటారని అన్నారు. గతంలోనే ఈ బ్రిడ్జి స్థితుల వ్యవస్థకు వచ్చి పెద్ద గుంత పడితే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని మనవి చేశామన్నారు. అధికారులు మాత్రం తాత్కాలికంగా పనులు చేసి ప్రభుత్వ సొమ్ము మిగలచడం కోసం ప్రభుత్వం దగ్గర మెప్పుపొందడం కోసం చేశారే తప్ప శాశ్వత పరిష్కారం చూపలేక పోయారు అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు కూడా నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని , లేకపోతే ఎలాంటి సంఘ టనలు జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. డివైఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, రఘువరన్, అంజి ,రాజు, గోవర్ధన్ పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన సచివాలయాల మండల కన్వీనర్ హనుమంతు

ప్రజాశక్తి-తుగ్గలి




సజ్జలతో మాట్లాడుతున్న హనుమంతు

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని వైసిపి సచివాలయాల మండల కన్వీనర్ ఆర్ హనుమంతు, టైలర్ల సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం సజ్జల రామకృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో వారు కలిశారు. ఈ సందర్భంగా సచివాలయం మండల కన్వీనర్ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో వివరించారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని సజ్జలకు తెలిపారు. సచివాలయ మండల,గ్రామ కన్వీనర్లకు, గృహ సారథులకు మరింత భారం పెరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలే మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకుంటారని అన్నారు. ఆయన వెంట సచివాలయ కన్వీనర్ లంకాయ పల్లి హనుమంతు రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలి : విష్ణుసేన

ప్రజాశక్తి-సి బెళగల్



సి బెళగల్ మండలంలో గతంలో పని చేసిన తహసీల్దార్ శివశంకర్ నాయక్ అవినీతిపై ఉన్నత అధికారులు తగు చర్యలు చేపట్టాలని విష్ణుసేన మండల నాయకులు పెమెర బీమన్న పేర్కొన్నారు.గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 524 లో విక్రయం కింద ఎకరా ఇరవై ఏడు సెంట్లు భూమి ఉందన్నారు. దైవందిన్నెకు చెందిన బోయ నాగరాజు స్వగ్రామం సి బెళగల్ వదిలి వెళ్ళేటప్పుడు వారికీ చెందిన భూములన్నీ అమ్ముకొని వెళ్లాడని తెలిపారు. భీమన్న విక్రయించిన భూమి పూర్వీకులది అంటూ దళితుడన్న అక్కసుతో సివిల్ కోర్టుకెక్కి అప్పటి తహసీల్దార్ శివశంకర్ నాయక్ తో కుమ్మక్కయి అడ్డదారిలో పట్టా పాసుపుస్తకాలు పుట్టించారని వాపోయారు. తాను హైకోర్టును ఆశ్రయించగా తహసీల్దార్‌కు సిఎల్‌పి, సిసి ఎల్‌ఎ ల్యాండ్ రికార్డ్ అతి క్రమణలో ఏక పక్షంగా వ్యవహరించినట్లు నోటీసులు అందాయని, అయినా రాజకీయానికి కొమ్ము కాసిన శివశంకర్ నాయక్ పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల రక్షణకు సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

వర్కింగ్ జర్నలిస్టులను, పాత్రికేయులను తిట్టినా, బెదిరించినా లేదా కొట్టినా ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష లేదా రూ.50,000 జరిమానాకు శిక్షారులవుతారని భారత దేశ అత్యున్నత న్యాయస్థానం 'సుప్రీంకోర్టు సంచలన తీర్పు' ఇచ్చింది. ఈ మేరకు ఈనెల 23 ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో జర్నలిస్టులు వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా... నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాలు నేతలు, సీనియర్ జర్నలిస్టులు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తున్నారు. దీని వల్ల జర్నలిస్టులకు ఒకింత రక్షణ ఉంటుందని సంతృప్తిని వ్యక్తంచేశారు.

ఓ విద్యార్థి మేలుకో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించు

టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్



ఓ విద్యార్థి మేలుకో భవిష్యత్తు మార్చుకో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించుకో అని టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. శుక్రవారం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన టిడిపి కార్యాలయంలో ఓ విద్యార్థి మేలుకో భవిష్యత్తు మార్చుకో కార్యక్రమ వాల్ పోస్టర్ల విడుదల చేశారు. బిటి.నాయుడు, రామాంజనేయులు, కర్నూలు నగర అధ్యక్షులు రాజ కుమార్ మాట్లాడారు. ఓ విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న విద్యా వ్యతిరేక నిర్ణయాలు పై విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రతి అంశాన్ని విద్యార్థులలోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. నాగేశ్వర యాదవ్, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దరూర్ జేమ్స్ , బిసి సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణ బిసి సెల్ రాష్ట్ర నాయకురాలు సంజీవ లక్ష్మి కర్నూలు నగర కార్పొరేటర్ పరమేష్ కోడుమూరు టిడిపి నాయకులు షేక్షావలి ప్రొఫెషనల్ జిల్లా అధ్యక్షులు భరత్ కొడుమూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి విజయ్ కుమార్ కర్నూలు టిడిపి నాయకులు సురేంద్ర, మాదన్న, టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా నాయకులు తెలుగు హేమంత్ మాట్లాడారు. పెద్ద ఎత్తున విద్యార్థులను యువతను చైతన్య పరుస్తూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి టిడిపి ప్రభుత్వ ఏర్పాటులో విద్యార్థులు యువత ముఖ్య భూమిక పోసించేలా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలన్నారు. జిల్లా నాయకులు తెలుగు హేమంత్, కొత్త చెరువు పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కల్లూరు అర్బన్ 30 వ వార్డ్ షరీన్ నగర్ లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఇంచార్జ్ గౌరు చరిత రెడ్డి పాల్గొని టిడిపి మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. వార్డు ఇంచార్జి జయన్న, చిరంజీవి, కె. శ్రీనివాసరావు, మహిళ నాయకురాలు రాణమ్మ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, అర్బన్ నాయకులు ధనుంజయ, రామకృష్ణ, పుల్లయ్య గౌడ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత

- టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

రానున్న ఎన్నికల్లో గెలిచి టిడిపి అధికారంలోకి వస్తుందని, టిడిపి హయాంలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు తెలిపారు. శుక్రవారం ఆదోని మండలం నెట్టేకల్ గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. అనంతరం ప్రజా వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. నాయకులు రామస్వామి, రంగన్న, బుద్ధా రెడ్డి, ఆరేకల్ రామకృష్ణ, నాగరాజు, రవీంద్రనాథ్, సింగ్, వీరా రెడ్డి పాల్గొన్నారు.

డిసెంబర్ చివరి వరకు నీరివ్వాలి

- టిడిపి ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి-హాలహర్వి


డ్యాం సెక్రటరీకి వినతిపత్రం అందిస్తున్న సుజాతమ్మ

తుంగభద్ర దిగువ కాలువకు డిసెంబర్ చివరి వరకు నీరందించాలని టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం రైతులతో కలిసి హోస్పేట్‌లోని తుంగభద్ర డ్యామ్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఎస్‌ఇ శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్రంలోని ఎల్ఎల్‌సి పరివాహక ప్రాంతాల్లో ఖరీఫ్‌లో రైతులు మిరప, ఉల్లి, వరి ఎక్కువగా సాగు చేశారని తెలిపారు. పంట చేతికొచ్చే దశలో నీరందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దిగువ కాలువకు డిసెంబర్ చివరి వరకు సాగు, తాగునీరు అందించాలని కోరారు. అధికారులు స్పందిస్తూ... డ్యామ్‌లో కేవలం 17 టిఎంసిల నీరు నిల్వ ఉందని, ఈ నెల చివరి వరకే నీటి విడుదల ఉంటుందని తెలిపారు. వచ్చే నెల 10 నుంచి 15 వరకు కర్నూలు జిల్లా తాగు, సాగునీటికి 3 టిఎంసిల నీటి విడుదలకు హామీ ఇచ్చారు. రబీ సాగుకు నీటి విడుదల ఉండదని తెలిపారు. వచ్చే నెల 15 వరకు నీటిని విడుదల చేస్తామన్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. రఘు ప్రసాద్ రెడ్డి, పాల్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, ఎల్లప్ప, రైతులు పాల్గొన్నారు.

'అనధికార ప్లాట్లు కొని మోస పోవద్దు'

ప్రజాశక్తి - ఆదోని


ప్లాట్‌లో రాళ్లను తొలగిస్తున్న అధికారులు

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొని మోసపోవద్దని ఆదోని కమిషనర్ రఘునాథ్ రెడ్డి పట్టణ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఆదోనిలోని వైఎంసి స్కూలు వద్ద అనధికార ప్లాట్ రాళ్లను తొలగించారు. కమిషనర్ మాట్లాడుతూ... సర్వే నెంబరు 260లో కొందరు వేసిన అనధికార లేఅవుట్లను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి లేఅవుట్ ప్లాట్ రాళ్లను తొలగించారని తెలిపారు. ఒకవేళ అనధికార లేఅవుట్లలో ప్లాట్లను కొంటే ప్రభుత్వం నుంచి కల్పించే విద్యుత్, తాగునీరు, రోడ్లు, మురుగు కాలువలు వంటి సదుపాయాలను నోచుకోలేరని చెప్పారు. పురవాసులు గమనించాలని కోరారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం


వివాహ వేడుకల్లో పాల్గొన్న సీతారామిరెడ్డి

మండలంలో జరిగిన పలు శుభకార్యాల్లో టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతా రామిరెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం మండలంలోని తుంగభద్ర గ్రామంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరయిన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే స్థానిక టిటిడి కల్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. 52 బసాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహాన్ని రిబ్బన్ కట్ చేయగా గృహ ప్రవేశం చేశారు. శుభ కార్యాల్లో పాల్గొన్న ఆయనకు, వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డికి, బసాపురం సర్పంచి రాఘవరెడ్డికి శాలువ, పూలమాలలు వేసి సన్మానించారు.

మండుతున్న వెల్లుల్లి ధరలు...

- ధరల పెరుగుదలతో వినియోగదారుల్లో ఆందోళన


ప్రజాశక్తి - హోళగుంద

వెల్లుల్లి ధరలు మండిపోతున్నాయి. మార్కెట్‌లో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలలుగా ధరలు అమాంత పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతి ఇంట్లో వెల్లుల్లి లేనిదే వంట లేదు. వెల్లుల్లి వాడకం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు వెల్లుల్లిపై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి. మహిళలైతే వెల్లుల్లి లేనిదే వంట రుచిగా ఉండదంటున్నారు. అలాంటి వెల్లుల్లి ధర సామాన్యుడికి అందనంత దూరంలో ఉండడం, దానికి తోడు టమోటా ధర రూ.130, ప్రతి కూరగాయల ధరలు రూ.50పై మాటే ఉండడంతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు నెలల్లో ఉల్లి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతాయని మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

వెల్లుల్లి పంట దిగుబడి తగ్గి.. ధరలు పెరిగాయి

వెల్లుల్లి పంట దిగుబడి తగ్గి ధరలు పెరిగినట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువగా ఉల్లి పంటను పండిస్తారు. ఈ ఏడాది పంట దిగుబడి అనుకున్నంత స్థాయిలో రాకపోవడం, వెల్లుల్లి పంటకు వివిధ రకాల తెగుళ్లు సోకి పంట దిగుబడి బాగా తగ్గినట్లు సమాచారం.



మహారాష్ట్ర, గుజరాత్‌లో అధిక వర్షాల వల్ల వెల్లుల్లి పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ధరలను నియంత్రించాలి. దేశంలో పండిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి కాకుండా చూడాలి. ప్రస్తుతం కొనాలన్నా సామాన్యుడికి భారంగా మారింది. ముఖ్యంగా దళారి వ్యవస్థకు అడ్డుకట్ట వేసి ప్రతి వస్తువు సామాన్యులకు సరసమైన ధరలకు అందించేందుకు కృషి చేయాలి.

బళ్లారికి వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

కర్నూలు జిల్లా హాలహర్వి మండలం గూళ్యం గ్రామం నుంచి ఇంటర్, డిగ్రీ చదివేందుకు కర్ణాటక రాష్ట్రం బళ్లారికి వెళ్లే 80 మంది విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు అమరేష్, డివైఎఫ్ఐ బళ్లారి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, డివైఎఫ్ఐ కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి మైనా, గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి గూళ్యం గ్రామ విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థుల కోసం ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలైన బళ్లారి నుంచి గూళ్యంకు బస్సు సర్వీసు నడిపేలా ఇరు రాష్ట్రాల అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. బస్సు సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. గతంలో కర్ణాటక బస్సు గూళ్యం గ్రామానికి వచ్చేదని, ఆర్‌టిఓ అభ్యంతరం తెలపడంతో సర్వీసును ఆపివేసినట్లు తెలిసిందని అన్నారు. గూళ్యం గ్రామంలోని విద్యార్థులు కన్నడ విద్యను అభ్యసించేందుకు, ఇతర చదువులకు ఇబ్బందులకు గురవుతున్నట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యార్థి, యువజన సంఘాల నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. సరిహద్దు ప్రాంతంలో ఉన్న రాష్ట్రమంత్రులు, ఆర్‌టిసి అధికారులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా వారి దృష్టికి తీసుకెళ్లి బస్సు సర్వీస్ తిప్పేలా కృషి చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ కర్ణాటక రాష్ట్ర కమిటీ సభ్యులు బసవరాజు, శివారెడ్డి, విజయనగర (హంపి) జిల్లా కమిటీ సభ్యులు కెఎ.పవన్ కుమార్, ఎస్ఎఫ్ఐ హాలహర్వి మాజీ నాయకులు వీరేష్, ఎస్ఎఫ్ఐ హాలహర్వి నాయకులు రఫీక్, సైఫ్, ఆచార్య, సురేంద్ర, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.


గూళ్యం విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

హామీలను నెరవేర్చడం వైసిపికే సాధ్యం

- మున్సిపల్ చైర్మన్ శాంత, వైసిపి ఇన్‌ఛార్జి జయమనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ శాంత, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయ మనోజ్ రెడ్డి తెలిపారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా శుక్రవారం ఆదోనిలోని 8వ వార్డులో వార్డు ఇన్‌ఛార్జీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 'బాబు వస్తే జాబ్ అన్నారు.. బాబు వచ్చాడు.. జాబు రాలేద'ని తెలిపారు. టిడిపి హయాంలో నిరుద్యోగులకు అరకొర నిరుద్యోగ భృతి ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం అనేక సంక్షేమ పథకాలు అందించి ముఖ్యమంత్రి జగన్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని తెలిపారు. 2024లో ప్రజల ఆశీస్సులతో జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ రేణుక, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎంఎంజి.గౌస్, కౌన్సిలర్లు అశోక్, ఉస్మాన్, రహీం, బాలాజీ, రఘునాథ్ రెడ్డి, తాయన్న, ఏసోబు, నాగరాజు, బ్రహ్మయ్య, శ్రీలక్ష్మి, ఫయాజ్, సురేష్ ఉన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

విద్యార్థినుల పట్ల అసభ్యకర ప్రవర్తన

- మాచాపురం ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ప్రజాశక్తి- దేవనకొండ

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ గురువు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ గురువు ప్రవర్తనను గమనించిన బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తప్పు చేసినట్లు విచారణలో నిర్ధారించడంతో ఆ ఉపాధ్యాయుని జిల్లా ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేసినట్లు ఎంఇఒ-2 నిర్మలాదేవి శుక్రవారం తెలిపారు. మండలంలోని మాచాపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు గణేష్ కొంతకాలంగా పాఠశాలలోని బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. విసుగు చెందిన బాలికలు ఉపాధ్యాయుని ప్రవర్తన, తీరుపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం విచారణ చేశారు. ఈ విచారణలో బాలికల పట్ల ప్రవర్తించిన తీరు నిజమేనని తేలడంతో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉపాధ్యాయుని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కారుణ్య నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య సమస్యలతో మృతి చెందిన టి.రంగస్వామి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మార్కెట్ యార్డు ఛైర్మన్ మజర్ అహ్మద్ రంగస్వామి కుమారుడు సాయిరామ్‌కు కారుణ్య నియామకం కింద అసిస్టెంట్ మార్కెట్ సూపర్‌వైజర్‌గా శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్కెట్ యార్డులో ఉద్యోగం దొరకడం అదృష్టమని, ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. రంగస్వామి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు సుంకులమ్మ అమ్మవారి కలశ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు కోట వీధిలో వెలసిన శ్రీసుంకులమ్మ అమ్మవారి ఆలయ కలశ ప్రతిష్టాపన శనివారం బెల్డోన రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు పట్టణ, గ్రామ పెద్దలు తెలిపారు. శుక్రవారం ఆలూరు పురవీధుల్లో అమ్మవారి కలశాలను మేళతాళాలతో, మహిళలు, చిన్నారులు, భక్తాదులు కలశ హారతులు పట్టుకొని పురవీధుల గుండా ఊరేగించారు.


ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

మహారాజశ్రీ కర్నూలు జిల్లా ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

MVOP NO. 35/2020

జె.శివప్రసాద్ అలియాస్ ఏ.శివకుమార్. ...పిటిషనర్

వర్సెస్

ఎం.శేషన్న మరియు ఇతరులు. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్ నెం.1 కు నోటీస్

మధు గుండు శేషన్న తండ్రి ఎం.వెంకటేశప్ప
హిందూ, మేజర్, ఇంటి నెంబర్ 8/211,
శ్రీరామ్‌నగర్, కర్నూల్ (ఓనర్).

పై నెంబర్ లో అర్జీదారుడు అయినా జె.శివ ప్రసాద్ అలియాస్ ఏ. శివకుమార్ తనకు జరిగిన గాయములకు నష్టపరిహారం ఒక లక్ష రూపాయలు ప్రమాదం జరిగిన రోజు నుండి 18% ప్రకారం ఇప్పించమని కోరుతూ అర్జీ దాఖలు చేసినాను. ఇందులో 1వ రెస్పాండెంట్ అయినా మీరు 7-12-2023 న పగలు 10:30 గంటలకు పై కోర్టులో మీరు గాని మీ తరపున న్యాయవాది గాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపనలు ఉన్నయెడల తెలుపుకొనలెను. లేనియెడల మీ పైన పరోక్షంగా పై అర్జీని విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

ఇ. శ్రీనివాస రెడ్డి
అర్జీపరం అడ్వకేట్,
పత్తికొండ

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం. 1296/2022

కె.సి.నాగన్న. ...వాది

-Vs-

కె.రాజవర్ధన్‌రెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

కె.రాజవర్ధన్‌రెడ్డి తండ్రి కె.రామచంద్రరెడ్డి,
వయస్సు 42 సంవత్సరాలు, వ్యాపారం,
ప్రస్తుత నివాసం, పర్ల గ్రామము,
కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తము రూ.8,50,000/-లు మరియు 24% ప్రకారం వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 06-12-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

బి.చంద్రుడు,
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

- బాధిత కుటుంబానికి జనసేన పరామర్శ

ప్రజాశక్తి - ఆదోని

కరువు పరిస్థితుల దృష్ట్యా రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని జనసేన పట్టణ, మండల అధ్యక్షులు ఎం.తాహేర్ వలీ, రేణు వర్మ, పులి రాజు విమర్శించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు సోమేష్ మృతదేహాన్ని శుక్రవారం ఏరియా ఆస్పత్రిలో సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోని మండలం అలసంద గుత్తి గ్రామానికి చెందిన రైతు సోమేష్ పొలానికి వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. సొంత పొలం 1.50 ఎకరాలతో పాటు 10 ఎకరాలు కౌలుకు తీసుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. కౌలు రైతు గుర్తింపు కార్డు ఇచ్చిన తర్వాత సకాలంలో పంట రుణం ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం జరగడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రయివేట్ వ్యక్తుల నుంచి ఎక్కువ వడ్డీకి రుణాలు తీసుకొని కట్టలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు గుర్తింపు కార్డు ఇవ్వటానికి రైతు తప్పనిసరి అనుమతి అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం, రైతులు ఒప్పుకోకవడంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. సాగునీరు అందించాలన్న చిత్తశుద్ధి పాలకులకు, ప్రభుత్వానికి లేకపోవడంతో పశ్చిమ ప్రాంతం రైతులు ప్రతేడాది కరువుతో తీవ్ర నష్టానికి గురవుతున్నారన్నారు. పాలకులు ప్రత్యామ్నాయ విధానాలను తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బాధితుల కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. జనసేన నాయకులు గాజుల రాజశేఖర్, నెల్లిబండ రాజశేఖర్, రాకేష్, వీరేష్, రాజు, గోవిందు, వెంకటేష్, శ్యామ్ పాల్గొన్నారు.


మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జనసేన నాయకులు

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఇ.పి.నెం.265/2022 ఇన్ ఓ.యస్.నెం.1297/2021

బి.వెంకన్న. ...డి.హెచ్.ఆర్‌ల

-Vs-

యం.విజయకుమార్ తండ్రి యం.రాముడు,
ఇంటి.నెం. 46-383-3, బుధవార్‌పేట, కర్నూలు.
...జె.డి.ఆర్.

వేలం ప్రకటన

పై నంబరు ఇ.పిలో, డి.హెచ్.ఆర్, తనకు రావలసిన ఇ.పి మొత్తంనకుగాను జె.డి.ఆర్ తాలుకు షెడ్యూలు ఆస్తిని జప్తికోరి వేలమునకు తెచ్చినాడు. సదరు షెడ్యూలు అస్తిని వేలము 11-12-2023 వతేది ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో ఉన్నది. ఇందులో జె.డి.ఆర్ అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల పై కోర్టులో మీరుకాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

Schedule:-
House bearing No.46-383/3,Sy.No.212 situated in A.Camp/Nurse Quarters to an extent of Ac.62.83Sq.Yards, Buit up area :566 Sq feet property situated at Kurnool Municipa corporation,Kurnool limits. & Registration & Sub-Registration District of Kurnool.

Boundaries :
East : 12 feets wide Rastha
West : Road Reddy
North : Houses of Ramamurthy
South : House of Ramanjaneyu

D.Hr Value : Rs.2,14,624/-
Market Value :16,21,650/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

యం.రామచంద్ర,
డి.హెచ్.ఆర్. పరం అడ్వకేటు, కర్నూలు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి - దేవనకొండ



మండలంలోని గుడిమి రాళ్ల గ్రామంలో ఓ వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. గ్రామానికి చెందిన గొల్ల ప్రకాష్‌కు ఆదోని మండలం ఆరేకల్ గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మీదేవితో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా మృతురాలు లక్ష్మీదేవి (32) ఇంటి ఆవరణలో మంటల్లో చిక్కుకుని మృతి చెందారు. ఆమె భర్త ప్రకాష్ పెట్రోల్ పోసి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నట్లు మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలి భర్త ప్రకాష్‌పై 306 సెక్షన్ కింద అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భూపాలుడు తెలిపారు.

పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి : ఎస్ఐ

ప్రజాశక్తి -పెద్దకడబూరు

మండలంలోని ప్రయివేట్ పాఠశాలల్లో పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎస్ఐ మహేష్ కుమార్ సూచించారు. శుక్రవారం పెద్దకడబూరులోని ప్రయివేట్ పాఠశాలల్లో పిల్లల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఇతర గ్రామాల నుంచి పిల్లలను తీసుకొచ్చే వాహనాల కండిషన్‌ను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని ఆదేశించారు. వాహనాల డ్రైవర్లపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కరస్పాండెంట్ శేఖర్, గోవింద్ రెడ్డికి తెలిపారు.

స్నేహితుని కుంటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- దేవనకొండ

పదో తరగతి వరకు తమతో చదువుకుని అనారోగ్యంతో కర్నూలులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్నేహితుని కుంటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. దేవనకొండకు చెందిన ఢిల్లీ పాక్షవ్ అనారోగ్యానికి గురై గత కొద్దిరోజులుగా కర్నూలులో ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మిత్రులందరూ కలిసి రూ.31 వేలు వసూలు చేసి శుక్రవారం మిత్రుని కుమారుడు రఫీకి అందజేశారు. మిత్రులు లక్ష్మన్న, దస్తగిరి, కుక్కలు ఖాసీం, ఇబ్రహీం, ఖాసీం, రంగస్వామి, వెంకటేష్, నాగేంద్ర ఉన్నారు.

ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఆంధ్రలో అమలు

- మున్సిపల్ చైర్మన్ శాంత
- ఆయా మండలాల్లో 'ఏపికి జగనే ఎందుకు కావాలి'

ప్రజాశక్తి - ఆదోని

దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయలేని పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ బోయ శాంత, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, జెసిఎస్ కన్వీనర్ ఫయాజ్, మధుసూదన్ శర్మ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 1, 9వ వార్డులో 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జనవరి నుంచి వృద్ధులకు రూ.3 వేల పింఛను ఇస్తారన్నారు. ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి ఆదోని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. వార్డు ఇన్‌ఛార్జీలు సుధాకర్, ఇక్బాల్, అరుణ్, ఉస్మాన్, పూలతొట్టి రాముడు, ఉస్మాన్, ఇస్మాయిల్, నాగ మధు, కామప్ప, గుండా మంబత్తి స్వామి, నాగరాజ్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి కోరారు. పట్టణంలోని 1, 2, 21వ వార్డు గ్రామ సచివాలయాల పరిధిలో 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి హాజరై వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా పాలన సాగిందన్నారు.

కోసిగి : 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి గెలుపునకు రథసారథులు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులేనని మండల జెసిఎస్ ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అగసనూరు గ్రామ సచివాలయంలో 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మురళీమోహన్‌రె రెడ్డి హాజరయ్యారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును, వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఎవరు నెరవేర్చారో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తమ తమ క్లస్టర్ పరిధిలోని ప్రజలకు వివరించాలని తెలిపారు. సర్పంచి ఉలిగయ్య, ఎంపిటిసి ప్రహ్లాద, ఆకాశరెడ్డి, భీమన్న, నాగేష్, కర్రెప్ప, నాగేంద్ర, తాయన్న, భీమేష్, విశ్వనాథ్, సిద్ధప్ప, శివయ్య పాల్గొన్నారు.

మంత్రాలయం : సంక్షేమ పథకాల అమలులో అర్హత మాత్రమే ప్రామాణికంగా వైసిపి ప్రభుత్వం చూస్తోందని వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. మండలంలోని బూదూరు గ్రామంలో 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. 2024 ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిడిపి నాయకులు 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ'లో ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారని, ఎవరూ వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని తెలిపారు. అలా ఇస్తే సంక్షేమ పథకాలు కొల్పోతారని హెచ్చరించారు. అనంతరం వైసిపి నాయకులు జక్కయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైసిపి జెండాను ఎగురవేసి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి ప్రభావతి, కార్యదర్శి రత్నం పాల్గొన్నారు.


ఆదోనిలో బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


ఎమ్మిగనూరులో జెండా ఆవిష్కరణ


కోసిగిలో బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


మంత్రాలయంలో బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.1194/2022 ఇన్ ఓ.యస్.నెం. 1296/2022

కె.సి.నాగన్న. ...అర్జీదారు/వాది

-Vs-

కె.రాజవర్ధన్‌రెడ్డి. ...రెస్పాండెంటు/ప్రతివాది

రెస్పాండెంటు / ప్రతివాదికి నోటీసులు

కె.రాజవర్ధన్‌రెడ్డి తండ్రి కె.రామచంద్రరెడ్డి,
వయస్సు 42 సంవత్సరాలు, వ్యాపారం,
ప్రస్తుత నివాసం, పర్ల గ్రామము,
కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో అర్జీదారు/వాది, రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీపైన దావా మొత్తము రూ.8,50,000/-లు మరియు 24% ప్రకారం వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేస్తూ షెడ్యూలు దాఖలా ఆస్తిని రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీరు ఇతరులకు ఎవ్వరికి అమ్ముటకు వీలులేకుండ దావా తీర్మానం అయ్యేంతవరకు అటాచ్‌మెంటు ఉత్తర్వులు ఇప్పించమని కోరుతూ పైకోర్టులో అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో రెస్పాండెంటు/ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 06-12-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు అర్జీ విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు :

షెడ్యూలు ఆస్తి వివరము

కర్నూలు జిల్లా, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు మండలం, పర్ల గ్రామం, సర్వే.నెం.497/2 పైకి యక.6-68 సెంట్లు.

తూర్పు : గిడ్డయ్యగారి గిడ్డయ్య భూమి
పడమర : కలపత్రి చిన్న నాగేలి భూమి.
ఉత్తరం : బుగ్గల మద్దిలేటి భూమి,
దక్షిణం : మాదిగ మద్దిలేటి భూమి.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

బి.చంద్రుడు,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు

చిన్నప్పటి నుంచే వైజ్ఞానిక జిజ్ఞాస అలవరచుకోవాలి

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్

ప్రజాశక్తి - కోసిగి

విద్యార్థులు చిన్నప్పటి నుంచే వైజ్ఞానిక జిజ్ఞాస అలవరచుకోవాలని కోసిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం జెవివి ఆధ్వర్యంలో పాఠశాలలో పరిణామ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ చార్లెస్ డార్విన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ప్రతి విషయాన్నీ వైజ్ఞానిక దృక్పథంతో ఆలోచించి శాస్త్రీయ దృక్పథాన్ని ఏర్పరచుకోవాలని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు గురుస్వామి, వెంకటరెడ్డి మాట్లాడుతూ... 'చార్లెస్ డార్విన్ జీవ పరిణామం' జీవుల పరిణామం గురించి శాస్త్రీయంగా, ఆధారాలతో వివరిస్తుందని తెలిపారు. జీవులు, మానవులు ఏకకాలంలో సృష్టించబడలేదని చెప్పారు. జీవం మొదట సముద్రంలో ఆవిర్భవించి కోట్లాది సంవత్సరాల్లో పరిసరాల మార్పులకు అనుగుణంగా వాటి శారీరక మార్పులు జన్యు మార్పులుగా సంభవించి నేటి ఆధునిక మానవుడిగా ఉద్భవించాడని తెలిపారు. ఈ పరిణామం ఇంకా కొనసాగుతోందని తెలిపారు. ఈ జీవుల ఆవిర్భావం వెనుక ఏ అతీత శక్తి లేదని, విద్యార్థులు ఈ విశ్వాన్ని, జీవుల పుట్టుక అంశాలను శాస్త్రీయంగా అన్వేషించాలని కోరారు. మరో సైన్స్ ఉపాధ్యాయులు సుభాన్ సింగ్ మాట్లాడుతూ... సైన్సు మానవ జీవితంలో ప్రతి కోణాన్ని శాసిస్తుందని, సైన్స్ పట్ల విద్యార్థి దశలోనే ఉత్సాహం పెంచుకొని భవిష్యత్ పౌరులు శాస్త్రీయ పౌరులుగా ఎదగాలని తెలిపారు. జెవివి జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ... జీవ పరిణామం గురించి విద్యార్థులకు, ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. విద్యార్థులు, పౌరులు మూఢనమ్మకాలను నమ్మకుండా శాస్త్రీయ పౌరులుగా, శాస్త్రీయ సమాజంగా మార్పు చెందుతారని చెప్పారు. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రతి సైన్స్ ప్రేమికుడు కృషి చేయాలని కోరారు. విజ్ఞానాన్ని పెంపొందించాల్సిన ప్రస్తుత తరుణంలో చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్య ప్రణాళికలో తొలగించడం సరైనది కాదన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు రవికుమార్, నాగప్రసాద్, వెంకట్ రెడ్డి, జయమ్మ, ఉపాధ్యాయులు సులేమాన్, రామన్న, మల్లికార్జున పాల్గొన్నారు.


చార్లెస్ డార్విన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

బడుగు, బలహీన వర్గాల పార్టీ.. టిడిపి

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి పార్టీ టిడిపి అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రాలయంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి పుట్టిందే బడుగుల సంక్షేమం కోసమని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పరిపాలనలో విఫలమైందని, రైతులకు న్యాయం జరగాలంటే టిడిపితోనే సాధ్యమని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, ఏబు, ఎంపిటిసి వెంకటేశులు, వట్టెప్ప గారి నరసింహులు, శివ, చెన్నకేశవులు పాల్గొన్నారు.


ప్రజలకు వివరిస్తున్న దివాకర్ రెడ్డి





వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ తదితరులు

జగన్ ప్రభుత్వంలోనే

సామాజిక సాధికారత

- ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా
- ఆత్మకూరులో వైసిపి సామాజిక సాధికార యాత్ర

ప్రజాశక్తి-ఆత్మకూరు

సామాజిక సాధికారత జగన్ ప్రభుత్వంలోనే అమలయిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్లో ఎమ్మెల్యే తనయుడు కార్తీక్ రెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. అంజాద్ బాషా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు చట్టసభలో కూడా ప్రముఖ స్థానాన్ని కల్పించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని, స్థానిక సంస్థలో ఎన్నికల్లో రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించి ప్రజా ప్రతినిధులుగా గెలిపించిన చరిత్ర ఆయనదేనని అన్నారు. బాబును నాడు నమ్మి 2014 ఎన్నికల్లో 600 హామీలను ఇచ్చినప్పటికీ వాటిని ఏవి కూడా అమలు చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు పాలన మోసపూరిత పాలనగా సంపాదించుకో దాచుకో అన్న విధంగా కొనసాగిందన్నారు. ఇచ్చిన హామీలలో 98 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. సంక్షేమ పథకాలకు ఇప్పటివరకు రెండు లక్షల 50 కోట్ల రూపాయలను బటన్ నొక్కి నేరుగా ప్రజలకు అందించిన ఘనత ఈ ప్రభుత్వానికి అన్నారు. శ్రీశైలం నియోజవర్గంలో శిల్పా చక్రపాణి రెడ్డి నాయకత్వం అనేక పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని, తిరిగి ఆయనకు చేత నివ్వాలని ఆయన అన్నారు. ఈ సభలో మంత్రులు కారుమూరు నాగేశ్వరరావు, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, ఎమ్మెల్సీ ఇసాక్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా, ఎంపీపీ నల్లకాల తిరుపాలమ్మ, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళారూపాలు : బస్సు యాత్ర సందర్భంగా చేపట్టిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. నల్గొండ జిల్లాకు చెందిన మహిళా డప్పు కళాకారులు, అదిలాబాద్ జిల్లా చెందిన కొయ్యడోలు నృత్య ప్రదర్శనలు, మహారాష్ట్ర చెందిన డోలు ప్రదర్శనలు ఉదయం నుండి ప్రదర్శించారు.

బూతులకు పరిమితమైన బహిరంగ సభ : బస్సు యాత్ర సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు కార్తీకరెడ్డి అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ను, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ను కించపరుస్తూ ప్రసంగించడంతో సభకు హాజరైన పలువురు ప్రజలు ప్రసంగాన్ని జీర్ణించుకోలేకపోయారు.



బహిరంగ సభలో వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

అభివృద్ధి కనపడకపోవడం విచారకరం : ఎమ్మెల్యే

అనంతరం శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడక పోవడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో తానే పెద్ద దళితుడినని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తన ముందు పోటీ చేసేందుకు బుడ్డా భయపడి చేతులు ఎత్తేశారని, సర్పంచులు, జడ్పిటిసి, ఎంపీటీసీ, కౌన్సిలర్ ఎన్నికల్లో సైతం తనకు భయపడి టిడిపి అభ్యర్థులను పోటీ చేయించలేదని ఆయన అన్నారు, వచ్చి అసెంబ్లీ ఎన్నికల అసెంబ్లీ ఎన్నికల్లో నేడు వచ్చిన ప్రజలను చూసి బుడ్డా రాజశేఖర్ రెడ్డికి పోటీ చేసే ధైర్యం ఆయనకు ఉందా అంటూ సవాలు విసిరారు. ఈ బస్సు యాత్రలో పొదుపు మహిళలు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శక ఓటర్ల జాబితా సిద్ధం

- జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజున పెండింగ్లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్లో ఉన్న ఫారమ్లు, ఎస్ఎస్ఆర్- 2024 సమయంలో స్వీకరించిన ఫారమ్లు, అనోమలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్పై రిపోర్టులు, ఎపిక్ కార్డుల జనరేషన్ పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటి నుండి ఇప్పటి వరకు ఫారం-6,7,8 దరఖాస్తులు 6,803 పెండింగ్లో వున్నాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. పెండింగ్ లో వున్న ఫారం-6 దరఖాస్తులు 1590, ఫారం-7 దరఖాస్తులు 4,296, ఫారం-8 దరఖాస్తులు 917 దరఖాస్తులను నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారులు, తాసిల్దారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్కు చర్యలు తీసుకుంటామని కమిషనర్కు నివేదించారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటరు జాబితాకు సంబంధించి పెండింగ్లో వున్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జెండర్ రేషియో, జంక్ క్యారెక్టర్స్,10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితా సవరించాలని పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేద్దాం

- రైతు సంఘం, వ్యకాసం

ప్రజాశక్తి - బేతంచర్ల

కేంద్ర బిజెపి ప్రభుత్వ కర్షక, కార్మిక,సామాన్య,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 27,28న విజయవాడలోని జింకానగర్ గ్రౌండ్లో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్.ఈశ్వరయ్య, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్. రహమతుల్లాలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండలంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఎ.పి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బ రాయుడు అధ్యక్షతన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా అనంతరం ఎ.రాజశేఖర్,ఆర్.ఈశ్వరయ్య, ఎస్.రహమతుల్లా లు మాట్లా డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర ప్రభుత్వ రంగ పంటల బీమా సంస్థను ఏర్పాటు చేయాలని, వాతావరణ మార్పు, కరువు, వరదలు, పంట సంబంధిత చీడపీడల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టపరుస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి పని ప్రదేశంలో భద్రతను కల్పించి, అసంఘటితరంగా కార్మికులను రిజిస్ట్రేషన్ చేసి వారికి పెన్షన్తో సహా సామాజిక భద్రత కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులను ఈఎస్ఐలో చేర్చాలని, ఉపాధి హామీ వేతనం రూ.600 ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నంద్యాల జిల్లాలో శ్రీశైలం బ్యాక్ వాటర్, ఎస్సార్ బిసి రిజర్వాయర్, కుందు, అలగనూరు రిజర్వాయర్లపై ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి మెట్ట భూములకు సాగు నీరు ఇవ్వాలని, చెరువులకు నీరు నింపాలని, అలాగే సిద్దేశ్వరం అలుగుపై బ్యారేజీ అండ్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని తదితర ఈ డిమాండ్లపై నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. **బనగానపల్లె :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కర్షక, కార్మిక సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుధాకర్, సిఐటియు జిల్లా నాయకులు సుబ్బయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో మహా ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుబ్బరాయుడు, రాజా రావు, మురళి, కర్ణమయ్య, ఏసేబు, సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు



మహాధర్నా పోస్టర్లను విడుదల చేస్తున్న వ్యకాసం నాయకులు

ఇండస్ట్రియల్ పార్క్కు భూములను గుర్తించండి

- 27 పరిశ్రమల యూనిట్లకు రూ.1.36 కోట్ల సబ్సిడీ మంజూరు
- జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్కు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ జిల్లా పరిశ్రమల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రామలింగారెడ్డి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్ ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుడా మాస్టర్ ప్లాన్లో ఇండస్ట్రియల్ పార్క్కు అవసరమైన భూములను గుర్తించడంతో పాటు ఉపాధి అవకాశాలు సృష్టించే సేవా రంగ పరిశ్రమలను ప్రోత్సహించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో 27 సేవారంగ యూనిట్ల పరిశ్రమలకు 1.36 కోట్ల రూపాయలు సబ్సిడీ మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బేతంచెర్ల, ఆళ్లగడ్డ క్లస్టర్లలో పారిశ్రామిక రంగానికి సంబంధించి పరిశ్రమల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అవరోధాలను అధిగమించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే జగదుర్తి టెక్స్ టైల్ పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల మంజూరుకు సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎల్డీఎం రవీంద్రను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ మాట్లాడుతూ పిఎంఇజిపి స్టాండ్ అప్ ఇండియా, వైఎస్ఆర్ జగన్ అన్న బడుగు వికాసం, పథకాల అమలులో బ్యాంకులో విరివిగా రుణాలు ఇవ్వాలని కోరారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్

మహిళల పట్ల బాలకృష్ణ తీరు సిగ్గుచేటు

రాష్ట్ర వైసిపి మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సభ్య సమాజం తల దించుకునేలా మహిళల పట్ల సినీహీరో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రవర్తించిన తీరు బాధాకరమని, తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని రాష్ట్ర వైసిపి మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత హెచ్చరించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతిగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వావలంభన దిశగా అడుగులు వేసి మహిళలకు 50 శాతం పైగా పదవులను, అధికారాలను అందించారని అన్నారు. అందుకు భిన్నంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రులు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు వియ్యంకుడు ఎమ్మెల్యే బాలకృష్ణ ఓ సినిమా ఆడియో ఫంక్షన్లో ఆయన ప్రవర్తించిన తీరు మహిళా లోకం తలదించుకునేలా ఉందని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి మహిళ అధ్యక్షురాలు శకుంతలమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల వైసిపి మహిళా విభాగము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోతుల సునీత

నేటి నుండి జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గ్రామాలలో పారిశుధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్ పి జి కనెక్షన్లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య మొదలైన ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శనివారం నుండి జిల్లాలో ప్రారంభం అవుతుందని జిల్లా గ్రామ పంచాయితీ అధికారి మంజులా వాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల సూచనల మేరకు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలో కేంద్ర ప్రభుత్వము పంపబడిన 4 వాహనముల ద్వారా మొదట ఈ నెల 25 వ తేదీ నుండి పాణ్యం మండలము కొణిదేడు గ్రామము నుండి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభమై, జిల్లాలోని 489 గ్రామ పంచాయతిలలో యాత్ర. జరుగునన్నారు. గ్రామ ప్రజలందరూ సదరు యాత్రలో భాగంగా సంబందిత మండల పరిషద్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యములో జరుగు సమావేశములకు తప్పక హాజరు కావలసినదిగా ఆమె ఆ ప్రకటనలో కోరారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఈ నెల 25 నుండి వచ్చే ఏడాది జనవరి 26 వరకు గ్రామములలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరగుతుందన్నారు.

ప్రైమ్ 2.0ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం ప్రైమ్ 2.0 విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ దస్తావేజు లేఖరులు చేస్తున్న నిరసన శుక్రవారం కూడా కొనసాగించారు. ఆళ్ళగడ్డ దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ దస్తావేజు లేఖరుల వృత్తి పరిరక్షణ సమితి జాయింట్ సెక్రటరీ పైలా సతీష్, గోగినేని సుబ్బు, పార్థ సారధి, దీక్షితులు, తేజ తదితరులు సంఘీ భావం తెలిపి, ప్రభుత్వం వెంటనే 2.0 విధానాన్ని రద్దు చేయాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 ద్వారా ప్రజలకు నష్టం కలుగుతుందని, దస్తావేజు లేఖరులు స్టాంప్ వెండర్స్కు జీవనోపాధి పోయే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై తమ నిరసన వ్యక్తం చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు బాబు, షాబుద్దీన్, మహ బూబ్ బాషా, సుబ్బయ్య, నాగేంద్ర, సుబ్బు, మే, పోలయ్య, గిరిబాబు, బాల య్య, ముస్తక్, జబ్లున్ రాజేంద్ర ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే, చైర్ పర్సన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఒక లక్ష్యంతో అమలు చేస్తున్న కార్యక్రమమని, వచ్చాము వెళ్లామున్న రీతిలో కాకుండా ప్రతి వార్డుకు, ప్రతి గ్రామానికి ప్రతి గడపవద్దకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఒక మంచి కార్యక్రమంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో కౌన్సిలర్ దండె నాగమ్మ అద్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధుల నుండి మంజూరైన 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వ అనే కార్యక్రమం ఒక లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. పచ్చాము వెళ్లామున్న రీతిలో కాకుండా ప్రతి గడపకు వెళ్లి స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిదని, భవిషత్తులో మరింత అభివద్ధికి తాము కషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు దండే సుధాకర్, మార్కెట్ కలాం, బొజ్జయ్య, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్లు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, చైర్పర్సన్ తదితరులు

ముగిసిన అంతర్ జిల్లాల ఖోఖో పోటీలు

- విజేతగా ప్రకాశం జిల్లా బాల, బాలికల జట్లు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఎద్దుల పాపమ్మ పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న 67వ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్ -19 బాలురు, బాలికల ఖోఖో చాంపియన్ షిప్ క్రీడా పోటీలు శుక్రవారం ముగిసాయి. ఈ పోటీలలో బాలుర విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మొదటి స్థానం సాధించగా విజయనగరం, కర్నూలు జిల్లా జట్టు రెండవ, మూడో స్థానం సాధించాయి. బాలికల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మొదటి స్థానం సాధించగా, ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం జిల్లాల జట్లు రెండవ, మూడవ స్థానం సాధించాయి. వీరికి ముఖ్య అతిథులు ట్రోఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి సీతారామి రెడ్డి, రిటైర్డ్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ నాద స్వరం నరసింహం, ఎద్దుల పాపమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య, కృష్ణాజిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , కాశీ విశ్వనాథరెడ్డి , నంద్యాల జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి శివ కుమార్ నాగశేషులు, డాక్టర్ రామ సుబ్రమణ్యం వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, దాదా పీర్, శ్రీనివాసరెడ్డి, ప్రతాప్, నాగేంద్ర ,దేవేంద్ర, శ్రీధర్, శశికళ, రాణమ్మ,బాబు, మౌలాలి, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



ఫుట్బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి - పగిడ్యాల

జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆక్స వెస్లీ, భవిత, జౌష్ణవి, విజయమణి, హేమలత, జాస్మిన్ విద్యార్థులు జాతీయస్థాయి ఫుడ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడా కారులు ఈనెల 24న ఢిల్లీలో జరిగే ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొంటారు. కార్య క్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.



జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది



పతకం సాధించిన విద్యార్థినితో హెచ్.ఎం,ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మనిషా మిడుతూరు మండల కేంద్రంలో జరిగినటువంటి 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బేస్ బాల్ బాలికల పోటీలందు కర్నూలు జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పథకాన్ని సాధించిందని ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు. శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. జిల్లా జట్టు నందు చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేసిందని పిడి దాదా పీర్ తెలిపారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి : చైర్మన్

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల పట్టణంలోని సంజీవ్ నగర్, హనుమాన్ నగర్ కాలనీల ప్రజలు, విద్యార్థుల సౌకర్యార్థం రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయించాలని బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. సంజీవ్ నగర్, హనుమాన్ నగర్కు కాలనీవాసులు విద్యార్థులు రైల్వే ట్రాక్ దాటి పట్టణంలోకి వచ్చేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని, సౌకర్యార్థంరైల్వేపుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఆయన కోరారు.



తాసిల్దార్కి వినతిపత్రం సమర్పిస్తున్న చైర్మన్ చలం రెడ్డి

శ్రీశైలంలో స్పర్శ దర్శనంలో మార్పులు : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక శని, ఆది, సోమ వారాలలో స్పర్శ దర్శనం నిలుపుదల చేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం ఆయన ఇఒ మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగుతున్న కార్తీకమాస ఉత్సవాలు డిసెంబర్ 12వ తేదీ వరకు ఘనంగా జరగనున్నాయని, భక్తుల రద్దీ రోజులలో స్వామివారి స్పర్శ దర్శనం నిలుపుదల చేసి అలంకార దర్శనం మాత్రమే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 26న కృష్ణవేణి నదీమతల్లికి హారతి, జ్వాలా తోరణం మరియు లక్ష దీపోత్సవం - పుష్కరిణి హారతి సాధారణ రోజులలో నిర్దిష్టంగా నిర్ణయించిన వేళలో నాలుగు విడతలుగా స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించబడుతుందన్నారు. కార్తీక మాసంలో భక్తులకు చేయవలసిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. స్వామివారి స్పర్శ దర్శనం ఆర్జిత సేవ టికెట్లు ఆన్లైన్లో అందుబాటులో ఉంచడం జరుగుతుంది అన్నారు. స్పర్శ దర్శనం టికెట్లను srisaila devasthanam.org ఆన్లైన్లో మాత్రమే పొందవలెనని సూచించారు. ఆన్లైన్ టికెట్లను నవంబర్ కోటాను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తం : ఎస్పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వ్యాపారులు, రియల్ ఎస్టేట్, ఐటీ ప్రొఫెషనల్స్ టార్గెట్ చేస్తూ వాట్సప్ గ్రూప్ లింక్స్ పంపించి బిట్ కాయిన్స్, క్రిప్టో కరెన్సీ పేరిటి ఇన్వెస్ట్ చేయించి చివరకు వాటిని కాజేసే సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె రఘువీర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో సూచిం చారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామంటూ ప్రజలను ఆకర్షించి కోట్లలో దోచేస్తున్నారన్నారు. వర్చువల్ అకౌంట్స్తో మాయ చేస్తూ రూ.లక్షల్లో నకిలీ సైట్లో ఇన్వెస్ట్ చేయించి మోసం చేస్తున్నారని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామంటూ వాట్సాప్లో నకిలీ లింక్స్ పంపి ంచి ముందుగా ఓపెన్ చేయిస్తారని, అప్పటికే గ్రూపులోని మెంబర్స్తో చాటింగ్లో ఉంటారని, క్రియేట్ చేసిన బిట్కాయిన్ వెబ్సైట్లో ఇన్వెస్ట్ చేయాలని చూచిస్తారని, అనేకమంది ఇన్వెస్ట్ చేసినట్లు ఫేక్ ఆన్లైన్ పేమెంట్స్ స్క్రీన్ షార్ట్స్ పోస్ట్ చేస్తుంటారని, ఇన్వెస్ట్మెంట్కి రెండు మూడు రోజుల్లోనే సుమారు 10 శాతం లాభాలు వచ్చినట్లు నమ్మిస్తారని స్కాములకు గురికాకుండా తీసుకోవాలన్నారు. ఫోన్లకు వచ్చే ఎలాంటి బిట్ కాయిన్స్, క్రిప్టో కరెన్సీ లింక్స్ ఓపెన్ చేయొద్ద న్నారు. ఎవరైనా ఈ విధంగా మోసపోయినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime. gov.inలో లేదా నంద్యాల సైబర్ క్రైమ్ నంబర్ 9154987034కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలిపారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

దేనికోసం బస్సు యాత్ర : కెవిపిఎస్

ప్రజాశక్తి - వెలుగోడు

వైసిపి ప్రభుత్వము ఎస్సీలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీలకే ఖర్చు చేయకుండా నవరత్నాలకు ఉపయోగించి నందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర దేని కోసమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు ప్రశ్నించారు. శుక్రవారం వెలుగోడు పట్టణం సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అనేక వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తోందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపైన దాడులు, హత్యలు, అత్యాచారాలు, దళిత స్త్రీలపైన మానభంగాలు అధికమైయ్యాయని ఆరోపించారు. సాధికారిక బస్సు యాత్రలో వచ్చినటువంటి ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసము ఏమి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు మండల అధ్యక్షులు వి నాగమోహన్ కెవిపిఎస్ నాయకులు వెంకటయ్య, కిషోర్, కృష్ణ, కేశలు,సురేంద్ర, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని వీడి 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో మాండ్ర

ప్రజాశక్తి- నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని పట్టణ టిడిపి నాయకులు లీగల్ సెల్ అధికార ప్రతినిధి జాకీర్ హుస్సేన్, ఎస్ఎండి జమీల్, రసూల్ ఖాన్, శాలు, ఆధ్వర్యంలో షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గం నందికొట్కూరు మండలంలోని అల్లూరు మాండ్ర శివానందరెడ్డి స్వగ్రామంలో గఫూర్, కలీం, చాంద్ బాషా, మా భాష, వారీస్, యూసుఫ్, సైఫుల్ల, ఇమ్రాన్, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపితీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ మాండ్ర కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన నచ్చక వారంతా తమ పార్టీలో చేరారరని, రాబోవు స్థానిక ఎన్నికలలో టిడిపి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. జయ సూర్య, షకీల్ అహ్మద్, ముత్తు జావలి, జావిద్, రఫీ, సమీర్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కళ్యామస్తు చెక్కులు అందజేత



ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో 12 మందికి లబ్ధిదారులకు వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాది తోఫా ద్వారా మంజూరైన రూ. 11.50 లక్షల రూపాయల చెక్కు లను లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిషోర్ తో కలిసి శుక్రవారం మున్సిపల్ ఛాంబర్ లో అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జీ లు తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - బేతంచెర్ల

సమాజంలోని ప్రతి ఒక్కరు బాలికల విద్యను తప్పక ప్రోత్సహించాలని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి అన్నారు. బేతంచెర్ల గౌరిపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెకెఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాలికల విద్యను ప్రోత్సహిద్దాం బాల్యవివాహాలను నిర్మూలిద్దామని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మగ పిల్లలతో సమానంగా బాలికలనూ చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని ఆయన అన్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె



భార్య పుట్టింటికి వెళ్ళిందనే మనస్థాపనతో భర్త ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన మండలంలోని పలుకూరు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. నందివర్గం ఎస్సై రామాంజనేయరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గంగనబోయిన ఉదయ్ కుమార్ (30)కు 7 సంవత్సరముల క్రితం వివాహమైంది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలం క్రితం భార్యాభర్తలు ఇద్దరు గొడవపడి భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. పెద్ద మనుషులు పంచాయితీ చేసిన తరువాత ఆమె కాపురానికి వచ్చింది. అయితే మళ్లీ గొడవపడి భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో భార్య కాపురానికి రాలేదనే మన స్థాపంతో ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి గంగన బోయిన పెద్ద మద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డాక్టర్ల సూచనల మేరకే యాంటిబయాటిక్స్ వాడాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

యాంటిబయోటిక్స్ మందులను డాక్టర్ల సలహాలు, సూచనల మేరకే వాడాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.ఆర్. వెంకట రమణ పేర్కొన్నారు. శుక్రవారం 'యాంటిమైక్రోబియల్ అవగాహనా వారోత్సవాలు' ముగింపు కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చాంబర్‌లో జిల్లా ప్రోగ్రాం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ల సలహాలు, సూచనలు లేకుండా గ్రామాలలో ప్రజలు ఇష్టం వచ్చినట్టుగా, సొంత తెలివితో ఎక్కువ రోజులు యాంటిబయోటిక్ మందులను వాడటం వలన భవిష్యత్ లో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు గురించి రోగులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, స్టాఫ్ నర్సులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అవగాహన కల్పించాలని తెలిపారు. షుగర్, బీపీ, థైరాయిడ్ జ్వరం, మూత్ర సంబంధ ఇతర ఆరోగ్య సమస్యలతో వచ్చిన రోగులకు వ్యాధుల తీవ్రతను బట్టి ఏ మందులు, ఏ యాంటిబయోటిక్ మందులను ఎంత మోతాదులో, ఎన్ని రోజులు వాడాలో వైద్యులే నిర్ణయిస్తారని,రోగులు సొంత వైద్యము, నాటు వైద్యము మందులు వాడరాదని తెలిపారు. సొంతంగా మెడికల్ షాపులలో యాంటిబయోటిక్ కొని అతిగా వాడటం, సొంత వైద్యం, నాటు వైద్యం చేసుకోవడం వలన ఆకస్మికంగా ఏవైనా తీవ్ర అనారోగ్య సమస్యలు సంభవించినప్పుడు అత్యవసరంగా డాక్టర్లు ఇచ్చే యాంటిబయోటిక్ మందులు, సూదులు పనిచేయక ప్రాణాపాయము కలుగవచ్చని ఆయన తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఆర్. వెంకట రమణ ప్రోగ్రాం అధికారులు, పారామెడికల్ సిబ్బంది కార్యాలయము సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు వైద్యాధికారి డా. శారదా బాయి , జిల్లా యస్.సి.డి., సి.డి., ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ అధికారి డా.కాంతారావు నాయక్, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా. జగదీశ్ చంద్రారెడ్డి, యస్.హెచ్.యం. ప్రోగ్రాం అధికారి డా. సునీత, డెమో రవీంద్ర నాయక్,శివరాం,వెంకట రమణ, డి.సి.యం. ఈశ్వర్, డైస్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రుద్రవరం : అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ బాబు

రుద్రవరం : డాక్టర్ సలహా తీసుకోకుండా యాంటిబయోటిక్స్ మందులు వాడరాదని డాక్టర్ బాబు తెలిపారు. శుక్రవారం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆంటీ మైక్రోబియల్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాలలో ఎవరికైనా అనారోగ్యంతో ఉన్నప్పుడు డాక్టర్ సలహా లేకుండా మందులు వాడకూడదన్నారు. వారే స్వయంగా మెడికల్ షాపులకు వెళ్లి మందులు కొనుగోలు చేయకూడదన్నారు. మెడికల్ షాపుల్లోనూ డాక్టర్ రాసిచ్చిన మందులు మాత్రమే విక్రయించాలన్నారు. చిన్న అనారోగ్య సమస్య కు యాంటీ బయోటిక్స్ మందులు వాడటం వల్ల అనారోగ్యం తీవ్రమైన సమయంలో మందులు పనిచేయమన్నారు. అందువల్ల ప్రజలు డాక్టర్ సలహాలతోనే మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ నాగప్రసాద్, సూపర్వైజర్ భూలక్ష్మి, స్టాఫ్ నర్స్ రుతు, ఫార్మాసిస్టు లక్ష్మీదేవి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ భాష, ఆశా కార్యకర్తలు సుధా ,శ్రీదేవి, ప్రవల్లిక ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్యాపిలి : ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ అన్నారు. వరల్డ్ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవగాహన సందర్భంగా వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్. నితీష్ ఎర్రగుంట్లపల్లి గ్రామములో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా 45 మందికి ఓ పి చూసి సుగర్, బీ పి జనరల్ ఓ పి వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ వాణిశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలోరాఘవేంద్ర గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ కుమారి, గంగాదేవి, మనోహర్ రెడ్డి,టెక్నీషియన్ ప్రసన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్యాపిలి : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య బృందం

ఆదరణను ఓర్వలేకనే బస్సు యాత్రపై విమర్శలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బనగానపల్లె రూరల్



సామాజిక సాధికార బస్సు యాత్రకు అశేష జనవాహిని తరలి రావడంతో జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అసత్య ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి తగదన్నారు. 2019 ఎన్నికల్లో తనను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలోబీసీ జనార్దన్ రెడ్డి హైకోర్టుకు వెళ్లి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడ్డ విషయాన్ని మరిచిపోయి మహిళల్ని అవమానపరిచానని ప్రెస్ మీట్ పెట్టడం సరికాద న్నారు.

పాఠశాలకు కంప్యూటర్ విరాళం

ప్రజాశక్తి -ప్యాపిలి

మండలంలోని రాచర్ల ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులైన లోక్ నాథ్ రెడ్డి, నరేంద్ర నాథ్ రెడ్డి రూ.30 వేల విలువైన కంప్యూటర్‌ను పాఠశాలకు శుక్రవారం విరాళంగా అందించారు. అదే విదంగా ఇదే బ్యాచ్ కి చెందిన ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, కంబగిరి స్వామి ,రాజారెడ్డి 20 కుర్చీలను ఒక టేబుల్ విరాళంగా ఇచ్చారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి , విద్యా కమిటీ చైర్మన్ ధనుంజయ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆసియా, గ్రామ పెద్దలు నరసింహారెడ్డి,ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాయినాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, బాబా ఫక్రుద్దీన్ లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.

ప్రాథమిక విధులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు



స్థానిక సున్నిపెంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు శుక్రవారం బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ బాష అధ్యక్షతన ప్రాథమిక విధులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి జీవితంలో తప్పనిసరిగా ప్రాథమిక విధులను పెంపొందించాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.బుచ్చయ్య మాట్లాడుతూ దేశం పట్ల, సమాజం పట్ల గౌరవం కలిగి ఉండాలని తెలిపారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎస్. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 11 ప్రాథమిక విధులను ప్రతి పౌరుడు అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్ర అధ్యాపకులు బాలు మాట్లాడుతూ కుల, మత, వర్గ, లింగ ప్రాంతీయ భేదాలు లేకుండా ఒకరినొకరు గౌరవించుకుంటూ జీవించాలన్నారు. బీసీడీఈ కోఆర్డినేటర్ డాక్టర్. కే. రాజన్న చివరగా మాట్లాడుతూ భారత దేశ సార్వభౌమన్నత్యాన్ని,ఐక్యతను, సమగ్రతను పరిరక్షించడం, దేశ రక్షణకు, జాతీయ సేవాకు ప్రతి విద్యార్థి సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నిర్మల, శివ నాగిరెడ్డి, పూర్ణేశ్వర రెడ్డి, శర్మ,షాహిద్,కళ్యాణి, శీష్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూనే ఉంటా..

- జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తన ఊపిరి ఉన్నన్నాళ్ళు పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉంటానని నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ అన్నారు. పేద విద్యార్థులను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజం పైన ఎంతైనా ఉందన్నారు. శుక్రవారం గోస్పాడు మండలం దిబగుంట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానము, వ్యక్తిత్వ వికాసము తదితర సామాజిక అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్ విద్య, క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు స్మార్ట్ వాచీలు, పెన్నులు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలచంద్రుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నంద్యాల ఉర్దూ బాలికల కళాశాల ప్రిన్సిపల్ కరిముల్లా బండి ఆత్మకూరు జూనియర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ వాణి, గోస్పాడు మండలం రెడ్ క్రాస్ సభ్యులు శంకర్, డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో పైకి ఎదగా లంటే సమయం విలువైనదని సెల్ ఫోన్లు చూస్తూ విలువైన సమయాన్ని వృధా చేయకూడదని ఉద్దేశంతో విలువైన వాచీలు మీకు అందజేయడం జరిగిందని అందరూ బాగా చదివి బాగా ఎదగాలని ఆకాంక్షించారు దస్తగిరి పర్ల మాట్లాడుతూ రక్తదానము వ్యక్తిగత వికాసము సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ రాబోయే రోజులలో ఆధ్వర్యంలో కళాశాలలో బ్లడ్ గ్రూప్ ఇన్ కార్యక్రమాలు సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ లాంటి శిక్షణ కార్యక్రమాలు ప్లాంటేషన్ తదితర ప్రోగ్రాములు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.



ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్న మారుతీ కుమార్, దస్తగిరి పర్ల తదితరులు

సిసి రోడ్డును నిర్మించాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

సిసి రోడ్డు నిర్మించి ప్రధాన రహదారిపై ఉన్న మురికి కుంట సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు సాల్మన్, మోహన్ రావు, రాధమ్మ, సంతోషమ్మ తదితరులు శుక్రవారం గువ్వలకుంట్ల గ్రామంలోని ప్రధాన రహదారిపై మురికి కుంట వద్ద గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గువ్వలకుంట్ల గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఉన్న రహదారిపై సీసీ రోడ్డు నిర్మాణం కోసం అనుమతులు వచ్చిన సంవత్సరకాలం గడిచిపోతున్న అధికారి గాని, రాజకీయ నాయకులు గానీ రోడ్డు వేసేందుకు రాలేదన్నారు. సైడు కాలువలు లేకపోవడంతో మురికి నీరు వచ్చి ఇళ్ళ ముందర నిలిచి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది వాహనదారులు కూడా మురికిలోనే కిందపడి గాయాల పాలైన ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి మంజూరైన రోడ్డును నిర్మించి ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రమ్మ, చరితమ్మ తదితరులు పాల్గొన్నారు.



మురికి కుంట చూపిస్తున్న గ్రామస్తులు

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు : వైసిపి



జెండాను ఆవిష్కరిస్తున్న వైసీపీ మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాయని వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రవరం గ్రామంలో పల్లెకి వెళ్దాం, జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అందిన పథకాల డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించి గ్రామంలో వైసీపీ జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులు అయిన ప్రతి ఒక్కరికి పథకాలు అన్యాయాన్ని ఇంకా అర్హులై ఉండి పథకాలనుకుంటే అధికారుల దృష్టికి తెచ్చి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామస్వామి, మిట్ట కందల సర్పంచ్ చింతల నారాయణ, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాదరావు, నాయకులు ప్రభాకర్, పుల్లయ్య, బాలునాయక్, హుస్సేన్, జబ్బారు, మహానంది రెడ్డి, ఎల్లా గౌడ్, దర్గయ్య, శంకర్ గౌడ్ నాగయ్య పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. నందికొట్కూరు పట్టణం లోని 2వ సచివాలయం పరిధిలోని 2, 21, 24 వార్డులల్లో 'వై ఏపి నీడ్స్ జగన్ , కార్యక్రమాన్ని కౌన్సిలర్లు మూలింటి లక్ష్మి దేవి, చాంద్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రాహత్ జబ్బార్, మున్సిపల్ కమిషనర్ కిషోర్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ అబు బక్కర్ పాల్గొన్నారు. అనంతరం సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించే బోర్డును, వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ ఉపాధ్యక్షులు ఉపేంద్ర రెడ్డి, చింతా విజ్జి, కౌన్సిలర్లు అబ్దుల్ రావుఫ్, అశోక్, హమీద్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, వైసిపి నాయకులు కాలురి శివ ప్రసాద్, సలాం, కురువ శీను, కిరణ్ కుమార్ రెడ్డి, రహంతుల్లా, రీయాజ్, మహమ్మద్, కాశిం, మధు సుధన్ రెడ్డి, డి.రమేష్, బ్రహ్మయ్య ఆచారి, ఆర్ట్ శీను, బలరాముడు, రియాజ్, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** మండలంలోని నాగటూరు గ్రామంలో చెవుల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వై ఎపి నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు రవి యాదవ్ పాల్గొని గ్రామానికి చెందిన సంక్షేమ పథకాల బోర్డును స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగా హన కల్పించారు. అనంతరం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి, రవి, జే సి ఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, కోకిల రమణారెడ్డి, రవీంద్రారెడ్డి,నాగటూరు యువ నాయకులుసుజిత్ రెడ్డి, ఎంపిటిసి చందమాల సురేష్, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మి కాంత్ రెడ్డి, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాగటూరు రియాజ్, కొంగర అయ్యన్న, గోవుల వెంకట శేషన్న, కురువ మల్లయ్య,అమర్నాథ్ రెడ్డి, దానమయ్య, రవీంద్ర నాయుడు, సగినేల యేసు రత్నం,డి హరిబాబు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** ప్రజలకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేసిన వారికే మళ్లీ పట్టం కట్టాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రజలను కోరారు. డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఒకటో సచివాలయం పరిధిలోని 1 వ వార్డు, 31వ వార్డు, 32వ వార్డులలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశామని ఈ సేకరణలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సచివాలయం పరిధిలో వైసిపి జెండాను ఎగురవేసి,సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్ దారా హరినాథ్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు పాలుట్ల రఘురామయ్య,సచివాలయ సిబ్బంది,గృహ సారధులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన మాటను తప్పకుండా ప్రజా రంజక పాలన అందిస్తున్నారని జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబూలాల్, చాగలమర్రి మండలాధ్యక్షుడు వీరభద్రుడు, వైయస్సార్సీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు కొనియాడారు. మండలంలోని మల్లె వేముల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల వివరాల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎంపీడీవో మహబూబ్ దౌలా సర్పంచ్ ఈదుల సరోజమ్మ, కనుగొట్లపల్లి సర్పంచ్ దస్తగిరి రెడ్డి, తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** బుగ్గాని పల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఎపికి జగనే ఎందుకు కావాలిలో బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు, వైస్ చైర్మన్ నాగం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జస్వంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కోటపేట కాజా హుస్సేన్, సచివాలయాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ:** ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మున్సిపాలిటీ వైకాపా ఇన్చార్జి గోపవరం నరసింహారెడ్డి అన్నారు. 10వ వార్డు సచివాలయ పరిధిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపవరం నరసింహారెడ్డి మాట్లాడారు. పదవ వార్డు సచివాలయ పరిధిలో 25 కోట్ల రూపాయలు అర్హులైన లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. కౌన్సిలర్ ఎద్దుల రత్నాకర్, సచివాలయం కన్వీనర్ మర్రెడ్డి కిరణ్ రెడ్డి, వైకాపా నాయకులు రామ్మోహన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, భూమా తిరుపాల్ రెడ్డి, జమాల్, కాంట్రాక్టర్ రసూల్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **అవుకు :** అవుకు పట్టణంలోని సచివాలయం 3 పరిధిలో జగనే మళ్లీ ఎందుకు కావాలి ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జడ్పిటిసి చల్లా శ్రీ లక్ష్మీ పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ మంద గురమ్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ ఆవరణంలో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం





నందికొట్కూరు: బుక్‌లెట్‌ను అందజేస్తున్న వైసిపి నాయకులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్



మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్



పార్టీలోకి చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బుడ్డా

చంద్రబాబుతోనే అభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మహానంది

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమపాలన చంద్రబాబుతోనే సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో మూడవ రోజు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చంద్రబాబు ప్రవేశపెట్టిన మిని మేనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి వెళ్లి చంద్రబాబు షఉరిటీ బాండ్లను పంపిణీ చేసి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తమకు అందే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని,టీడీపీ మినిమ్యానిఫెస్టోతో ప్రజలందరి జీవితాల్లో మార్పులు ఖాయమని అన్నారు. గాజులపల్లె గ్రామంలోని ఎస్సి కాలనికి చెందిన 50 కుటుంబాలు బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో గాజులపల్లె నాయకులు మహేశ్వర్ రెడ్డి శశికళ కొండారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రెడ్డి వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మధు, కానూరు వెంకటసుబ్బయ్య, గూడపోగు ల నాగ నరసింహులు, సాయి, ఈశ్వరయ్య, శేఖర్, పోలూరి హరికృష్ణ, మేకల హరికృష్ణ పాల్గొన్నారు. **బనగానపల్లె :** కుందూ నది రిజర్వాయర్ శంకుస్థాపన చేసిన 16 నెలల్లో కడతామని ప్రగల్బాలు పలికిన వైసీపీ నాయకులు 3 సంవత్సరాలు అయినా ఇప్పటివరకు కనీసం ఒక ఇటుక ముక్క కట్టిన పాపాన పోలేదని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శించారు. నియోజకవర్గంలోని కోయిలకుంట్ల మండలం, జోలదారాసి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి బనగానపల్లె టిడిపి మండల అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి శంకర్ రెడ్డి సునీల్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే బీసీ ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తూ6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు తెలిపారు. జోలదరాసి గ్రామంలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ. 210లక్షలతో అభివద్ధి చేసినట్టు లెక్కలతో సహా గ్రామ ప్రజలకు వివరించారు. రూ. 97 లక్షల రుణమాఫీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, కోవెలకుంట్ల టిడిపి మండల అధ్యక్షులు అమడాల మద్దిలేటి, నాయకులు పొట్టి పార్టీ సుబ్బారెడ్డి సౌదర్య వెంకట సుబ్బారెడ్డి లాయర్ నాగేందర్ రెడ్డి, మీరాపురం నాగిరెడ్డి ఖాదర్ బాషా, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

25 కుటుంబాలు టిడిపిలోకి : కోవెలకుంట్ల మండలంలోని జోలదరాశి గ్రామంలో చిట్టెం నాగేశ్వర రెడ్డి, గుద్దేటి కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో 25 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి పార్టీలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో చేరారు. వీరికి బీసీ జనార్దన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి